# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 01.05.2025 | 24 క్యారెట్లు 97,215.00 | కిలో వెండి 1,07,885.00 | 39 °C | సంపుటి:3 | సంచిక:180

www.vishalabharati.com


## కులగణనకు సంపూర్ణ మద్దతు

- అయితే ఎప్పట్లోగా కులగణన చేస్తారో తెలపండి
- తెలంగాణలో పారదర్శకంగా కులగణన
- కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** దేశవ్యాప్తంగా కులగణన కు కేంద్రం నిర్ణయం తీసుకోవడాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వాగతించారు. కులగణనకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు చెప్పారు. అయితే ఎప్పట్లోగా కులగణన చేస్తారో చెప్పాలన్నారు. కులగణన చేపడతామని మేము పార్లమెంటులో చెప్పాం. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తామని కూడా చెప్పాం. ఈ విషయాలపై ప్రధానమంత్రి మోదీ మూడు నాలుగు

..మిగతా 4 లో

# దేశమంతా కులగణన

### కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

- కులగణనను కాంగ్రెస్ రాజకీయంగా వాడుకుంటుంది
- జనాభా లెక్కల ప్రక్రియలో
- కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోడీ ప్రభుత్వం లక్ష్యం
- 2020లోనే జనాభా లెక్కలు చెప్పట్టాల్సింది ఉంది
- కరోనా కారణంగా వాయిదా
- ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి
- దేశంలో కులగణన అత్యవసరం
- అసదుద్దీన్ ఒవైసీ
- తెలంగాణను, రేపు దేశం అనుసరిస్తుంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



దేశంలో కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భేటీ అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన విషయంలో కాంగ్రెస్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనను ఆ పార్టీ రాజకీయంగా వాడుకున్నట్లు విమర్శలు చేశారు.

### తెలంగాణను, రేపు దేశం అనుసరిస్తుంది

2 లో

- కేంద్ర కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం
- ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్‌కు ధన్యావాదాలు
- కాంగ్రెస్ దేశవ్యాప్త ఆందోళన ఫలితం



### కులగణన విషయంలో కాంగ్రెస్ దారిలోకి బీజేపీ రావడం సంతోషకరం

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

2 లో

### దేశంలో కులగణన అత్యవసరం

- రాష్ట్రంలో కులగణన చేసినందుకు సీఎం రేవంత్ కి అభినందనలు
- స్వతంత్ర దేశ చరిత్రలోనే తెలంగాణలో చేసిన కులగణన మొదటిది
- అసదుద్దీన్ ఒవైసీ

2 లో



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. అయితే, ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ కరోనా కారణంగా వాయిదా పడింది. దేశంలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు చెప్పారు. మేఘాలయ, అసోం జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. 22 వేల 846 కోట్ల రూపాయలతో షిల్లాంగ్ నుంచి సిల్చార్ వరకు హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. క్వింటా చెరకుకు అదనంగా 15 రూపాయలను చెల్లించాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్వింటా చెరకుకు 355 రూపాయలు మద్దతు ధర చెల్లించాలని మంత్రివర్గం నిర్ణయించిందని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



## పదిలో బాలికల హవా

- బాలికల ఉత్తీర్ణత శాతం 94.26%
- బాలురది 91.32%
- టెన్త్ ఫలితాల్లో మొత్తం 92.78 శాతం విద్యార్థులు
- రవీంద్రభారతిలో సీఎం రేవంత్ ఫలితాల విడుదల

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలోని పదో తరగతి పరీక్షల ఫలితాలను 2025 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అధికారికంగా విడుదల చేశారు. ఈసారి విద్యా సంవత్సరం టెన్త్ ఫలితాల్లో మొత్తం 92.78 శాతం విద్యార్థులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరాలతో పోల్చితే ఈసారి ఫలితాల్లో మరింత మెరుగుదల కనిపించింది.ఫలితాల విశ్లేషణలో ఒక ముఖ్యాంశం ఏమిటంటే, బాలికలు బాలుర కంటే మెరుగైన విజయశాతం నమోదు చేశారు. బాలికల ఉత్తీర్ణత శాతం 94.26% కాగా,

..మిగతా 2 లో



## కాంగ్రెస్ సర్కారు అట్టర్ ఫ్లాప్

- కాంగ్రెస్ 15 నెలల పాలనలో పథకాలు అన్నీ ఆగాయి
- ఇదెక్కడి దిక్కుమాలిన ప్రభుత్వం అనుకుంటున్నారు
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు

..మిగతా 3 లో

## కేసీఆర్ కి ప్రశ్నించే హక్కు ఉందా?

- సభకు రాని ప్రతిపక్ష నాయకుడు ఎందుకు.?
- సరే ప్రజల వద్దకు ఎందుకు వెళ్లలేదని రేవంత్ రెడ్డి సూటి ప్రశ్న
- మహాత్మ బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలు
- బసవన్న స్ఫూర్తితోనే ప్రభుత్వ పాలన
- ప్రభుత్వంపై ప్రతిపక్షల అక్కసు :సీఎం రేవంత్ రెడ్డి



సభకు రాని ప్రతిపక్ష నాయకుడికి ప్రశ్నించే హక్కు ఉందా? అని సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ ప్రజా నాయకుడిగా పని చేయకపోవడం ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోయినా సరే ప్రజల వద్దకు ఎందుకు వెళ్లలేదని రేవంత్ రెడ్డి సూటి ప్రశ్నవేశారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో;** ఇటీవల జరిగిన వరంగల్ సభలో కడుపు నిండా విషం పెట్టుకుని ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కారన్నారు. హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో మహాత్మ బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్పై ఆయన పలు విమర్శలను గుప్పించారు. 12వ శతాబ్దంలోని బసవన్న సమాజంలో రావాల్సిన మార్పుల గురించి కృషి చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన స్ఫూర్తితోనే

..మిగతా 2 లో

## తెలుగులో ఎంత మంది రాశారో చెప్పండి

- గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై హైకోర్టు ఆదేశం
- తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారు..?
- గ్రూప్-1 అవకతవకలంటు మొత్తం 19 మంది పిటిషన్
- గ్రూప్-1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** గ్రూప్1 పరీక్షల వ్యవహారంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ, వరుస హాల్ టికెట్ల వారికి ఒకే మార్కులు వచ్చాయని, నిర్దేశించిన సమయానికి ప్రొవిజనల్ మార్కుల జాబితా ఇవ్వలేదని కోర్టుకు తెలిపారు. ఈ పరీక్ష తుది మార్కులు 20 రోజుల తర్వాత వెల్లడించారని, ఆ 20 రోజుల్లోనే అవకతవకలు

..మిగతా 4 లో



### కవ్వింపు చర్యలు.. పాకిస్థాన్ సైన్యానికి భారత్ వార్నింగ్

- హాట్‌లైన్‌లో ఇరు దేశాల డీజీఎంఓల చర్చలు, పాక్‌కు భారత్ హెచ్చరిక
- నియంత్రణ రేఖ, అంతర్జాతీయ సరిహద్దు వద్ద పాక్ కాల్పుల విరమణ ఉల్లంఘన
- భారత బలగాలు దీటుగా స్పందించాయని రక్షణ వర్గాల వెల్లడి

2 లో

## కోర్టు విచారణకు మోహన్ బాబు హాజరు కావాల్సిందే

- 2019లో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ధర్నా
- ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్
- అప్పట్లో ఏపీ పోలీసులు ఆయనపై కేసు నమోదు
- 2021లో పోలీసులు చార్జిషీట్‌ను దాఖలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** నటుడు, శ్రీ విద్యానికేతన్ సంస్థల వ్యవస్థాపకుడు మోహన్ బాబుకి సుప్రీంకోర్టులో బిగ్ షాక్ తగిలింది. శుక్రవారం కోర్టు విచారణకు మోహన్ బాబు హాజరు కావలసిందేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. 2019లో ఫీజు రేయింబర్స్ మెంట్ కోసం తిరుపతిలో మోహన్ బాబు ధర్నా చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
01.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



### కాంగ్రెస్ పార్టీ కులగణన వ్యతిరేకి

**- కేంద్రమంత్రి బండి సంజయ్**

కుల గణనకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకి అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఆ పార్టీ పాలనలో జనాభా లెక్కల్లో కులగణన చేపట్టకపోవడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కులగణన ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన మోదీ సర్కార్ ఘనతేనని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కులగణన సర్వే అంతా తప్పుల తడకేనని విమర్శించిన సంజయ్, కేంద్రం నిర్వహించబోయే కులగణన అత్యంత శాస్త్రీయమైనదిగా పేర్కొన్నారు. దీంతో కులాల వారీగా జనాభా ఎంతో తేలిపోతుందన్నారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లలో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.




# సత్తాచాటిన సన్ రాయిస్ స్కూల్ విద్యార్థులు

- **విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ గిరిధర్ గడిపార్తి**

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**

అబ్దుల్లా పూర్ మెట్ మండలం కుంట్లూర్ లోని విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తమ సత్తా చాటారు. పాఠశాలను స్థాపించినప్పటి నుండి మంచి ఫలితాలను సాధిస్తున్న సన్ రాయిస్ స్కూల్ విద్యార్థులు ఈ ఏడాది కూడా పదవ తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధించడం చాలా సంతోషాన్ని కలిగించిందని అన్నారు. విద్యార్థినులు మాదగోని అక్షర 600 మార్కులకు గాను 579 మార్కులు సాధించడం జరిగింది అని అన్నారు. మొత్తం 31మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు, 500 మార్కులకు పైగా 15 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గడిపార్తి గిరిధర్ మాట్లాడుతూ.. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ పిల్లలు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




# సత్తా చాటిన శ్రీ రామానుజన్ విద్యార్థులు

- **విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ పూర్ణచందర్ రావు**

**పెద్ద అంబర్పేట్,విశాల భారతి;**

హయత్ నగర్ లోని శ్రీ రామానుజన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలను స్థాపించినప్పటి నుంచి రికార్డు స్థాయిలో ఫలితాలను సాధిస్తున్న శ్రీ రామానుజన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు వరుసగా ఈ ఏడాది కూడా పదవ తరగతి ఫలితాలలో తమ సత్తా చాటారు. విద్యార్థిని సిహెచ్. తన్వి 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి సత్తా చాటింది . మొత్తం 60 మంది విద్యార్థులకు గాను 26 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించారు. నలుగురు విద్యార్థులు తప్ప మిగతా విద్యార్థులు అందరూ 500కి పైగా మార్కులు సాధించారు. ఫలితాలలో మొత్తం 100 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పూర్ణచందర్ రావు మాట్లాడుతూ.. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ పూర్ణచందర్ రావు, టీచర్లు, తదితరులు సన్మానించారు. రానున్న రోజులలో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు





# పదిలో మెరిసిన ప్రభుత్వ కుసుమాలు

- **అభినందనలు తెలిపిన ఎంఈఓ శంకర్ రాథోడ్**

**విశాలభారతి,హైదరాబాద్:**

బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లోరంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు కార్తికేయ 553, పప్పిశెట్టి కార్తీక్ 581, మానస 551 ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలు బలోపేతం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే తక్కువ మార్కులు వస్తాయనేది కేవలం అపోహ మాత్రమేనని అన్నారు.

# పదిలో బాలికల హవా

**తరువాయి భాగం**

బాలురది 91.32%. అంటే బాలికలు 2.94 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించగా, ఇది విద్యా రంగంలో బాలికల స్థిరమైన ఆధిపత్యాన్ని మరోసారి రుజువు చేస్తోంది. రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో బాలికలు టాపర్‌గా నిలిచారు. ప్రభుత్వం, విద్యా రంగ నిపుణులు అభినందనీయంగా పేర్కొంటున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4,629 పాఠశాలల రెగ్యులర్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలలలో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా అందరూ విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. ఇది రాష్ట్ర విద్యా రంగంలో మరొక విశేషమైన ఘనతగా నిలిచింది. అయితే, మరోవైపు రెండు పాఠశాలల్లో మాత్రం ఒక్క విద్యార్థి కూడా ఉత్తీర్ణత సాధించకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఈ రెండు పాఠశాలల్లో శాతం ఉత్తీర్ణత సున్నాగా నమోదవడం వల్ల, 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఆ పాఠశాలల విద్యార్థులంతా ఫెయిల్ అయినట్లయింది.

# తెలంగాణ మత్స్యకారులు, మత్స్య సొసైటీల సంఘం

- **జల వనరులకు సరిపడేంత ఉచిత చేప పిల్లల కోసం సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలు**
- **మే 15న జరిగే మత్స్యకారుల మహాధర్నా జయప్రదం చేద్దాం**
- **పిట్టల రవీందర్**
- **మాజీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య**

**సికింద్రాబాద్, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి ఉచిత చేప పిల్లల పేరుతో భారీగా అవినీతి జరుగుతుందని, ఉచిత చేప పిల్లల కోసం కేటాయించే బడ్జెట్లో 20% కూడా మత్స్యకారుల సహకార సంఘాలకు అందడం లేదని, ఈ ఏడాది 2025 26 సంవత్సరంలో మత్స్యకారుల కోసం కేటాయించే బడ్జెట్ 100% ఉపయోగపడే విధంగా ఉచిత చేప పిల్లల కోసం కేటాయించే నగదును మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని పిట్టల రవీందర్ మాజీ రాష్ట్ర చైర్మన్ తెలంగాణ మత్స్య సహకార సంఘాల సమాఖ్య గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మత్స్యకార సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పిట్టల రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి ఒక్క పైసా ఉచిత చేప పిల్లలకు కేటాయించలేదని కేటాయించిన డబ్బులు కూడా బ్రోకర్లకు అవినీతి అధికారుల కమిషన్లకు ఉపయోగపడే విధంగా మత్స్య సహకార సంఘాలకు ఉచిత చేప పిల్లల పేరుతో టెండర్ల ద్వారా 80% దళారీలు అవినీతి అధికారులు దోచుకునే విధంగా ప్రభుత్వం అమలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ ఏడాది కాంగ్రెస్ గవర్నమెంట్ తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సొసైటీ జలవనరులకు సరిపడేంత ఉచిత చేప పిల్లల కోసం సొసైటీ ఖాతా లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు, పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియోలను వెంటనే అందించాలని, మత్స్యకారుల సమస్యలపై మే 15న హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో జరిగే మత్స్యకారుల మహా ధర్నాలో భారీగా మత్స్యకారులు పాల్గొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ధర్నాకు తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు,లెల్లెల బాలకృష్ణ జాతీయ కార్యదర్శి అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో మత్స్యకారులకు తీవ్రమైన అన్యాయం చేశాయని, దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది ఎకరాల జల వనరులను మత్స్య సంపద ఉత్పత్తికి ఉపయోగించుకోకుండా నిరుపయోగంగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అడవులు కంటోన్మెంట్ ఏరియాలో ఉన్న జల వనరులలో మత్స్యకారులు మత్స్య సంపద పెంచుకోవడానికి అవకాశాలు కల్పించి ఆర్థిక అభివృద్ధి కృషి చేయాలని, మార్చి ఏప్రిల్ నెలలో దేశవ్యాప్తంగా మత్స్యకారుల సమస్యలపై సర్వేలు సంతకాల సేకరణలు చేశామని మత్స్యకారులు తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి 17 డిమాండ్స్ రూపొందించామని ఈ 17 డిమాండ్స్ పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి కోసం మే 15న జాతీయ మత్స్యకారుల డిమాండ్స్ డే సందర్భంగా హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మత్స్యకారులతో భారీ మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి మత్స్యకార సంఘాలు ముదిరాజ్ గంగపుత్ర సంఘాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారూ.ఈ సమావేశానికి సమన్వయకర్తగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నరసింహ వ్యవహరించగా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు మెట్టు ధనరాజ్, జాతీయ మత్స్యకారుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు విజయ్ కుమార్, గంగపుత్ర సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు గరిగే శ్రీహరి, మెట్టు వెంకటేశం హైదరాబాద్ నగర నాయకులు గాండ్ల అమరావతి, పంపరి మంజుల, బొంది నర్సింగరావు కాడబోయిన నర్సింగ్, సొల్ల వెంకటరమణ తదితరులు పాల్గొని మే 15 మత్స్యకారుల మహాధర్నాకు తమ సంపూర్ణ మద్దతు సహకారాన్ని అందిస్తామని మాట్లాడారు

# తెలంగాణను, రేపు దేశం అనుసరిస్తుంది

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

జనాభా లెక్కల్లో కులగణన కూడా చేయాలన్న కేంద్ర నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ నేడు చేసింది, రేపు దేశం అనుసరిస్తుందని రుజువైందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర కేబినెట్‌కు ధన్యావాదాలు తెలుపుతూ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దిల్లీలోని జంతర్ మంతర్లో ఆందోళన చేయడంతో దేశవ్యాప్తంగా పోరాటం చేసిందన్నారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తన విజన్‌ను పాలసీగా వచ్చేలా చేయడం గర్వకారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఓబీసీల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశానికి స్ఫూర్తిని కలిగించడంతో పాటు అనుసరించేందుకు అంగీకరించడం గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని భారత్ జోడో యాత్రలో మొదటిసారి రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని సీఎం ప్రస్తావించారు. రాహుల్ విజన్ మేరకు దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టినట్లు రేవంత్‌రెడ్డి వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ : బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన జరిగిందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మొదటి కులగణన తెలంగాణలో చేసినట్లు సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సమగ్ర సామాజిక, ఆర్థిక, కుల సర్వేలో బీసీలు 56.32 శాతం ఉన్నట్లు తేలిందన్నారు. కులగణన నివేదిక ప్రకారం ఓబీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు.

# దేశంలో కులగణన అత్యావసరం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

దేశంలో కులగణన అత్యవసరమని 2021 నుంచి తాను ఈ అంశాన్ని డిమాండ్ చేస్తున్నట్లు మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. రానున్న జనగణనలో కులగణన చేసేందుకు కేంద్రం అంగీకరించిందని ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో చారిత్రక కులగణన చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే తెలంగాణలో చేసిన కులగణన మొదటిదని ఒవైసీ పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా 56.32 శాతంగా ఉన్నట్లు తేలిందని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అసాధారణ నిర్ణయం తీసుకొందని ప్రశంసించారు.

ముస్లింలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనకబడి ఉన్నారని అనేక వివరాలు వెల్లడిస్తున్నాయని అసదుద్దీన్ పేర్కొన్నారు. దళిత ముస్లింలకు ఎస్సీ హోదాను బీజేపీ వ్యతిరేకించిందని, వెనకబడిన ముస్లింలకు రిజర్వేషన్లను కూడా వ్యతిరేకించిందని ఆక్షేపించారు. బీజేపీ నిజాయతీగా ఉండాల్సిన అవసరం ఉందని సేకరించిన వివరాలను పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. అత్యంత వెనకబడి వర్గాలకు విద్యా, ఉపాధిలో న్యాయమైన వాటా లభించాలని ఒవైసీ పేర్కొన్నారు.

# కులగణన విషయంలో కాంగ్రెస్ దారిలోకి బీజేపీ రావడం సంతోషకరం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం తెలంగాణ ప్రభుత్వ విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనగణనతో పాటు కులగణన నిర్వహించనున్నట్లు ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం కాంగ్రెస్ విజయమేనని స్పష్టం చేశారు. కులగణనతో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారన్న విషయం తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కుల గణన సర్వే నిర్వహించినట్లు వివరించారు

# కోర్టు విచారణకు మోహన్ బాబు హాజరు కావాల్సిందే

**తరువాయి భాగం**

కోడ్ అమలులో ఉండగా ధర్నా చేయడంపై వివాదం నెలకొంది.ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ధర్నా చేశారని ఏపీ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. 2021లో పోలీసులు చార్జిషీట్‌ను దాఖలు చేశారు. అయితే, ఈ చార్జిషీట్‌ను కొట్టేయాలని నటుడు మోహన్ బాబు సుప్రీంను ఆశ్రయించారు. అయితే, మోహన్ బాబు పిటేషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం.. ఛార్జ్ షీట్‌ను కొట్టేయడానికి నిరాకరించింది. ఎల్లుండి విచారణకు రావాలని స్పష్టం చేసింది. అయితే, ఎల్లుండి తిరుపతి మెజిస్ట్రేట్ కోర్టులో విచారణకు హాజరు కాకుండా మినహాయింపు అయినా ఇవ్వాలని మోహన్ బాబు తరపు న్యాయవాది సుప్రీంలో కోరారు. అందుకు నిరాకరించిన ధర్మాసనం ఎల్లుండి విచారణకి మోహన్ బాబు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పింది.2019లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం తమ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని మార్చి 22న మంచు కుటుంబం ధర్నా చేసింది. తిరుపతి మదనపల్లె జాతీయ రహదారిపై నటుడు మోహన్ బాబు, ఆయన కుమారులు మంచు విష్ణు, మంచు మనోజ్ కుమార్ విద్యార్థులతో కలిసి బైఠాయించి ఆందోళన చేశారు. అప్పటికే సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పోలీసులు మోహన్ బాబుపై కేసు నమోదు చేశారు. రోడ్డుపైకి వచ్చి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగించారని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని, ధర్నాకు ముందస్తుగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోలేదని పలు సెక్షన్ల కింద వీరిపై చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

# కేసీఆర్ కి ప్రశ్నించే హక్కు ఉందా?

ప్రభుత్వ పాలన చేస్తున్నామన్నారు. ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారు ఈ క్రమంలోనే ప్రభుత్వంపై కోపంతో కొందరు అబద్ధాలు మాట్లాడుతూ అక్కసు వెళ్లగక్కుతున్నారని, ప్రతిపక్షంగా వారి బాధ్యతను నిర్వహిస్తే బాగుంటుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. 'తెలంగాణ విలన్ కాంగ్రెస్' అంటూ విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్న రేవంత్ రెడ్డి, 100 ఎలుకలను తిన్న పిల్లి ఇప్పుడు మారిపోయానని యాత్రకు పోయినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపే అధికారం వారికి ఉందని, అదే క్రమంలో మంచి పాలన కోసం తగు సలహాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రజలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే పథకాలను అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం రిజర్వేషన్లు .మానవులంతా ఒక్కటేనని చెప్పిన మహానుభావుడు బసవేశ్వరుడని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భావ స్వేచ్ఛ కోసం మండపాలను బసవేశ్వరుడు ఏర్పాటు చేశాడని, ఇదే తరహాలో ఆయన స్ఫూర్తితో గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనేక పథకాలతో రైతుల నుంచి మహిళల దాకా అందరూ వృద్ధి చెందేలా వారికి తోడ్పాటును అందిస్తున్నామని, రుణాలను ఇస్తున్నామని తెలిపారు.

# పాకిస్థాన్ సైన్యానికి భారత్ వార్నింగ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో గత వారం జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓలు) హాట్‌లైన్‌లో చర్చలు జరిపారు. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంబడి పాకిస్థాన్ సైన్యం పదేపదే రెచ్చగొట్టే విధంగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, ఇలాంటి చర్యలను మానుకోవాలని భారత్ ఈ సందర్భంగా పాక్‌ను గట్టిగా హెచ్చరించినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
01.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



### కాంగ్రెస్ సర్కారు అట్టర్ ఫ్లాప్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణలో అన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి రవీంద్ర భారతి వేదికగా చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఎందుకు రావడం లేదని నువ్వే అంటున్నావు, మరోవైపు ప్రజలకు కష్టాలు లేవు, మాది ప్రజా పాలన అంటున్నావు రేవంత్‌కు జపాన్ వెళ్లి వచ్చి మైండ్ పాడైనట్లుంది లేకుంటే రజతోత్సవ సభకు వచ్చిన జనాన్ని చూసి మైండ్ బ్లాంక్ అయినట్లుంది. సిగ్గులేకుండా ఏ పథకం ఆగిపోయిందో చెప్పాలి అంటున్నడు కేసీఆర్ కిట్టు ఆగిపోలేదా, దళిత బంధు ఆగిపోలేదా, బీసీ బంధు ఆగిపోలేదా, గొర్రెల పంపిణీ ఆగిపోలేదా, రెండు నెలల పింఛన్లు ఆగలేదా, డబుల్ బెడ్ రూం ఇళ్లులు ఆగలేదా, స్కాలర్ షిప్స్ ఆగలేదా, ఫీజు రీయింబర్స్ మెంట్ ఆగలేదా. మీ 15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా? విద్యార్థులను ముందు పెట్టుకొని, ఇచ్చిన మాట మీద నిలబడుతా అని గొప్పలు చెప్పి సప్పట్లు కొట్టించుకుంటున్నవు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్ అయ్యారు.రుణమాఫీ మీద చర్చ అని ఇప్పటికే తోకముడిచినవు ఇప్పుడు కూడా అలా చేసి తప్పించుకోకు పదేళ్లు అధికారంలో ఉంటా అని పగటి కలలు కంటున్న రేవంత్ రెడ్డి, ఉన్న మూడేళ్లు నీ కుర్చీ సక్కగ ఉండేలా చూసుకో. ఏ పక్క నుంచి ఎవరు వచ్చి లాక్కుంటరో చూసుకో నువ్వు ఎంత మేకపోతు గాంభీర్యం చూపినా, కాంగ్రెస్ సర్కారు అట్టర్ ఫ్లాప్ అన్నది రోజుకోసారి నిరూపితమవుతున్నది.



మహాత్మ బసవేశ్వర స్వామి 892 వ జయంతి సందర్భంగా వనస్థలిపురం రైతు బజార్ వద్ద ఏర్పాటు కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మహాత్మా బసవేశ్వర విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎల్బీనగర్ విశాలభారతి:

## యూనివర్సిటీలల్లో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- వారి సమస్యలను పరిష్కరించాలి.
- మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు, ఈటెల రాజేందర్.



విశాలభారతి,ఓయూ: పార్ట్ టైం అధ్యాపకులు ఉద్యోగ భద్రతకై తొమ్మిదో రోజులో భాగంగా మహాధర్న కార్యక్రమాన్ని ఆల్ తెలంగాణ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరై ప్రసంగించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఉండదు, రైతు ఏడ్చిన రాజ్యం ఉండదు, బడి చెప్పే పంతుల్లు రోడ్లకు ఎక్కించిన పాలన ఆగదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడడం, రెచ్చగొట్టడం ప్రజా నాయకుని లక్షణం కాదని తెలియజేస్తూ, అధికారంలోకి వచ్చాక ప్రజల మేలు గురించి ఆలోచించే నాయకత్వమే సుదీర్ఘకాలం వర్ధిల్లుతుందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల గురించి వాగ్దానాలు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీలు ఇచ్చి నేడు వారి జీవితాలను రోడ్ల మీద వేసే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలు అత్యంత దుర్మార్గమని వివరించాడు. న్యాయమైన యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని హామీ ఇచ్చాడు.వక్త సామాజిక ఉద్యమకారులు,బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు, ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ న్యాయమైన పార్ట్ టైం టీచర్ల అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై రెండు రోజులలో సీఎంతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకునేటట్టు చర్చిస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్లకు మరియు టీచర్లకు అనుభవమే అత్యంత ముఖ్యమైన గీటురాయని తెలియజేస్తూ, పార్ట్ టైం టీచర్స్ అందరినీ పర్మినెంట్ చేయాలని ప్రసంగించారు.సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు అబ్బాస్, ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకులు ఎం. శ్రీనివాస్, పిడిఎస్యు జాతీయ నేత పి. మహేష్ లు మాట్లాడుతూ. శ్రమదోపిడిలో భాగంగా ప్రభుత్వాలు, యూనివర్సిటీ యంత్రాంగాలు తీసుకొచ్చిన అటువంటి అత్యంత దోపిడీ విధానం ఈ పార్ట్ టైం అధ్యాపక నియామకమని తెలియజేశారు. ఇటువంటి అన్యాయమైన, దుర్మార్గమైన చర్య వల్ల పనిచేసేటటువంటి అధ్యాపకులు అత్యంత ఆవేదనకు, ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. ఈ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ న్యాయమైన పోరాటానికి తమ మద్దతు ఉంటుందని, పరిష్కారం దిశగా ఉద్యమం ముందుకు కొనసాగేలా ఉంటామని మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా. బోనకుర్తి సోమేష్, డా. జానకి రామ్ రెడ్డి, డా.నలిగంటి శరత్, డా. యుగంధర్, డా. ఎస్వీ రత్నం తదితరులు పాల్గొన్నారు, ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుంచి మహిళా అధ్యాపకులు బోనాలు ఎత్తుకొని, డప్పులు కొడుతూ, పోతరాజు వేషం వేసి విభిన్న రూపంలో కళారూపాలతో, నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు.

## అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- బలవంతపు పరీక్షలు మరియు ఫీజు వసూలు విరమించుకోవాలి.
- విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరి విడనాడి విద్యార్థులకు న్యాయం చేయాలి.
- BRSV జిల్లా నాయకులు దంతం రాకేష్



మేడిపల్లి,విశాలభారతి: మేడ్చల్ జిల్లా, పర్వతాపూర్ శివారు ప్రాంతంలో ఉన్న అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎంబీఏ,ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పదిరోజులుగా విశ్వవిద్యాలయం మధ్యంతరంగా తీసుకొచ్చిన పరీక్ష షెడ్యూల్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆందోళన నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకుమద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా దంతం రాకేష్ మాట్లాడుతూ.. అరోరా విశ్వవిద్యాలయంలో 2023 వ సంవత్సరం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు దాదాపు 240 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అడ్మిషన్ తీసుకునే ముందు కేవలం కోర్స్ కి సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం. ఇతర ఎటువంటి పరీక్షలు కానీ ఫీజులు కానీ ఉండవు అని విశ్వవిద్యాలయ యాజమాన్యం తెలియజేయడం జరిగింది. కానీ ఇంకో 4 నెలల వ్యవధిలో కోర్స్ పూర్తి కావస్తున్న తరుణంలో అర్ధాంతరంగా ఇతర పరీక్షలు రాయాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మేము విధించిన పరీక్షలు రాయకపోతే మిమ్మల్ని ఫెయిల్ చేస్తామని విశ్వవిద్యాలయ యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరికి పోకుండా విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తెసుకోవాలని, అడ్మిషన్ తీసుకునే ముందు మీరు చెప్పిన మాట ప్రకారం పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు విలువైన భవిష్యత్తు కాపాడాలని, వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల విద్యార్థులను న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటూ పోరాటాలు కొనసాగిస్తామని తెలియాజేయడం జరిగింది.



## సహారా స్టేట్స్ లో బాక్స్ నాలా పనులు పరిశీలన

- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.


ఎల్బీనగర్ విశాలభారతి: మన్సూరాబాద్ డివిజన్, సహారా స్టేట్స్ లో 1.99 లక్షలతో చేపడుతున్న బాక్స్ నాలా పనులను స్థానిక కాలనీ వాసులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ముంపునకు గురికాకుండా, ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలుగా నిర్దిష్టమైన ప్రణాళికలతో బాక్స్ నాలా పనులు చేపట్టడం జరుగుతుందని ఈ యొక్క బాక్స్ నాలా హిమపురి కాలనీ ఫేస్2 మీదుగా ఉన్న బాక్స్ నాలాకు కలుపుతారని పేర్కొన్నారు. గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించి బాక్స్ నాలా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జానీ, జ్ఞానేశ్వర్, రాఘవేందర్, కృష్ణారెడ్డి, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండటానికి ఓపెన్ జిమ్లు ఎంతో ఉపయోగం

- జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



ఎల్బీనగర్ విశాలభారతి: ఆరోగ్యంగా ఉండటానికి ఓపెన్ జిమ్లు ఎంతో ఉపయోగపడతాయని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రపస్త కాలనీ ఫేస్ 1లో ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన ఓపెన్ జిమ్ పనులను కార్పొరేటర్ సుజాత నాయక్ బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయడం వల్ల ప్రతినిత్యం ఉదయం సాయంకాలం వేళలో యువకులు, వృద్ధులు ప్రజలు ఓపెన్ జిమ్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు అనంతరం ఉద్యానవనంను పరిశీలించారు.కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డివిజన్లో కోట్లాది రూపాయలు మంజూరు చేయించి పనులను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు.డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు వేదరి యోగేశ్వర్ రెడ్డి,మల్లారెడ్డి, నాగభూషణం రామ్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు







## ప్రభుత్వ పాఠశాలలో విజయభేరి మోగింది

- పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులు

పినపాక, విశాలభారతి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులు. పినపాక మండల సమీపం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన వార మాధురి పదవతరగతి ఫలితాల్లో 517 మార్కులు, ఏడూళ్ళ బయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన బూర సాత్విక 506, ఏల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల మడకం శరణ్య 543 ఉత్తీర్ణత మార్కులు సాధించారు అని విద్యాధికారి కే నాగయ్య తెలిపారు. మాధురి, సాత్విక, శరణ్య బీద కుటుంబంలో పుట్టి నప్పటికీ పట్టుదలతో చదివి ఉత్తీర్ణత మార్కులు సాధించారని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాల చదివి ఉత్తీర్ణత మార్కులను సాధించినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులని అభినందించారు.

## కులగనన చారిత్రక నిర్ణయం

- 1931 దేశంలో మొదటిర్మలం.
- ఎవరు నష్టపోయిన లెక్కలు బహిర్గతం చేయాలి
- బిసి ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్
- బీసీల లెక్కలతో బాటు వారి సామాజిక,ఆర్థిక,రాజకీయ వెనుక బాటు తనం తెలుస్తుంది




విశాలభారతి, హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం జనగణనలొ కులగనన చేస్తామని ప్రకటించడం ఒక చారిత్రక నిర్ణయం వారికి కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలో చివరి కులగనన 1931 లో జరిగింది ఆ తర్వాత ఇప్పుడు రాబోయే సెన్సెస్ లో జరుపుతామనడం సంతోషకరమైన విషయం ఈ కులగనన జరపాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మొదటి నుంచి కూడా పోరాడుతూ ఉంది జూలై 31న రోజున మొట్టమొదట తాజ్ కృష్ణ హోటల్లో మీటింగ్ పెట్టిభారత ప్రభుత్వం కులగనన జరపాలని తీర్మానించడం జరిగిందనిర్వహించారు
ఆ రోజు సమావేశం లొ తీన్మార్ మల్లన్న,జాజుల శ్రీనివాస్ గౌడ్ , వి హన్మంత్ రావు ,జస్టిస్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు
అలాగే బిసి ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ ఆధ్వర్యములో భారత రాజధాని న్యూఢిల్లీలో కూడా డిసెంబర్ 11వ తేదీన రాజ్యాంగ క్లబ్ లో సెన్సెస్ పైన ఒక జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. అలాగే డిసెంబర్ 12వ తేదీన ఢిల్లీలోహని జంతర్మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది .ఏప్రిల్ 2 ,2025 వ తేదీన జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొనటం జరిగింది అలాగే ఏప్రిల్ 3 న నేషనల్ ఓబీసీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు జి కిరణ్ కుమార్ తో కలిసి సంయుక్తంగా మరో సారి రాజ్యాంగ క్లబ్ లొ కులగణన పై జాతీయ సెమినా6వైర్ నిర్వహించారు కులగణన ఆవశ్యకత పై బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఫౌండర్ చైర్మన్ చిరంజీవులు గఅనేకమైన వ్యాసాలు పేపర్లో రాయడం కూడా జరిగింది. అనేక సమావేశాలలో పాల్గొనటం జరిగింది అదేవిధంగా ఈ కులగణన జరపాలనే డిమాండ్ పై అన్ని బిసి,మరియు కుల సంఘాలు పూర్తిస్థాయిలో ఉద్యమాలు చేయడం జరిగింది .ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుంది .ఈ సెన్సస్ ద్వారా గత 77 ఏళ్లుగా ఎవరు లాభపడింది,ఎవరు నష్టపోయిన లెక్కలు బహిర్గతమావుతాయి
బీసీ ల లెక్కల తో బాటు వారి సామాజిక,ఆర్థిక,రాజకీయ వెనుక బాటు తనం కూడా తేటతెల్లమయి భారత దేశం లొ ఒక సామాజిక విప్లవమునకు నాంది పలుక బోతుంది

**ఇది భారతీయ సమాజం నకు ఒక ఎక్స్ రే**

**రోగం తెలిస్తేనే మందు ఇవ్వ వచ్చును**

అందువలన వెనుక బడిన బిసి ల అభివృద్ధి,సంక్షేమానికి దోహదం చేసే ఒక మంచి నిర్ణయం కానీ బీసీలు ఈ సెన్సస్ సక్రమంగా జరిగేలాగా జాగ్రత్తతో ఉండాలి .అలాగే ఈ సెన్సస్ లొ కుల గణన అనేది ఒక జాతీయ అంశంగా 20 24వ ఎన్నికల్లో మార్చినటువంటి రాహుల్ గాంధీ గారికీ కూడా ఈ సందర్భంగా ప్రత్యేకమైనటువంటి అభినందనలు

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం,
01.05.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com



# కులగణనకు సంపూర్ణ మద్దతు

తరువాయి భాగం

సందర్భాల్లో మాత్రమే మాట్లాడారు. 11 ఏళ్ల తర్వాత అకస్మాత్తుగా ఏమి జరిగిందో కానీ కులగణన చేపట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. మేము దీనికి పూర్తిగా మద్దతిస్తున్నాం. కానీ ఎప్పటిలోగా కులగణన చేపడతారో చెప్పాలని టైమ్ లైన్ అడుగుతున్నాం. బీహార్‌లో కులగణనకు తెలంగాణలో కులగణనకు తేడా ఉంది. తెలంగాణలో పారదర్శకంగా కులగణన జరిగింది" అని రాహుల్ పేర్కొన్నారు. కులగణనకు సంబంధించి కేంద్ర మంత్రం బుధవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేపడతామని ప్రకటించింది. క్యాబినెట్ నిర్ణయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కులగణనను చేర్చాలని నిర్ణయించినట్టు చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో కులగణన జరగడాన్ని ప్రస్తావిస్తూ, రాజకీయ కోణం నుంచి మాత్రమే ఇటువంటి సర్వేలు నిర్వహించాయన్నారు. ఇటువంటి సర్వేలు సందేహాలు సృష్టిస్తాయని, కానీ సర్వేలకు బదులుగా కుల గణనను జనాభా గణనలో చేర్చాల్సి ఉంటుందని చెప్పారు.



## 10 తరగతి పరీక్షా ఫలితాలలో
# సత్తాచాటిన రాజశ్రీ విద్యార్థులు

- రాజశ్రీ విద్యా మందిర్ విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ సిద్ధంకి జగన్మోహన్ రెడ్డి

పెద్ద అంబర్పేట్,విశాలభారతి:

పెద్ద అంబర్పేట్ లోని రాజశ్రీ విద్యా మందిర్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలను స్థాపించినప్పటి నుంచి రికార్డు స్థాయిలో ఫలితాలను సాధిస్తున్న రాజశ్రీ విద్యా మందిర్ విద్యార్థులు వరుసగా ఈ ఏడాది కూడా పదవ తరగతి ఫలితాలలో తమ సత్తా చాటారు. విద్యార్థినులు పి.చందన మరియు జె. స్వాతి 600 మార్కులకు గాను 573 మార్కులతో సత్తా చాటారు. మొత్తం 80 మంది విద్యార్థులకు గాను 7 మంది విద్యార్థులకు 550 మార్కులకు పైగా , 34 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు. ఫలితాలలో మొత్తం 98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధంకి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ సిద్ధంకి జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవి, టీచర్లు, తదితరులు సన్మానించారు. రానున్న రోజులలో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు. తమ పిల్లలు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.





# కాలిపోయిన 200 గుడిసెలను పరిశీలించిన ఆర్డీవో అనంతరెడ్డి

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావి నారాయణ రెడ్డి కాలనీ పేస్ 3 లో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన గుడిసెలను బుధవారం మధ్యాహ్నం ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి సందర్శించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో తాము సర్వం కోల్పోయామని.. తమ పిల్లలు చదువుకున్న సర్టిఫికెట్స్ కాలిపోయాయని బాధితులు ఆర్డీవో దృష్టికి తీసుకొని వెళ్లారు. అగ్ని ప్రమాదంలో 200 గుడిసెలు కాలిపోయాయని... అగ్ని ప్రమాద వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి బాధిత కుటుంబాలకు తగు న్యాయం చేస్తామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి,ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర హరి సింగ్ నాయక్, బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్.. సిపిఐ పార్టీ నాయకులు పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, వట్టి నవనీత, కాటి అరుణ, సుజాత, వినోద్ నాయక్, వీరేష్, పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

- ఆదివాసుల హక్కులను కాపాడాలి.
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్




విశాలభారతి,భీమదేవరపల్లి :

మండలంలోని మల్లారం, ధర్మారం గ్రామ శాఖల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశంలో ఆదివాసీల హక్కులను అణచివేస్తూ అడవుల్లోని సంపదను దోచుకోవడానికి ఆదివాసీలను అడవులకు దూరం చేసే ప్రయత్నంలో భాగమే ఆపరేషన్ కగారు అని అన్నారు. మావోయిస్టులను రాజకీయ కోణంలో చూసి కేంద్రము వెంటనే వారితో చర్చలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి, నాయకులు పప్పు రాజమౌళి, శ్యామల, రాజేశం, వెంకటయ్య, రాజు సునీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగులో ఎంత
# మంది రాశారో చెప్పండి

తరువాయి భాగం

జరిగాయనే అనుమానం వ్యక్తమవుతుందని అన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం మూల్యాంకన ప్రక్రియ గురించి టీజీపీఎస్సీని వివరాలు అడిగి తెలుసుకుంది. తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారని ప్రశ్నించింది. తెలుగులో రాస్తే తక్కువ మార్కులేశారన్న ఆందోళన ఉందని, జవాబులకు సంబంధించి ఏదైనా కీ పేపర్ ఉంటుందా అని ప్రశ్నించింది. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల కీ ఇచ్చారా అని అడిగింది. ఈ విధంగా టీజీపీఎస్సీకి ప్రశ్నలు సంధించింది. తెలుగులో ఎంత మంది రాశారో వివరాలు కావాలి : ధర్మాసనం ప్రశ్నలకు కమిషన్ స్పందిస్తూ, ఎవాల్యుయేటర్లకు ఎలాంటి కీ ఇవ్వలేదని స్పష్టం చేసింది. రాతపూర్వక పరీక్ష కావడంతో కీ ఇవ్వడం కుదరదని, జవాబు దిద్దిన వారు ఆయా సబ్జెక్టుల్లో నిపుణులని కోర్టుకు వివరణ ఇచ్చింది. అయితే తెలుగులో ఎంతమంది రాశారో, ఎంతమంది ఎంపికయ్యారో వారి వివరాలు ఇవ్వాలని టీజీపీఎస్సీని కోర్టు ఆదేశించగా, ఈ పరీక్షతో పాటు గత గ్రూప్1 అభ్యర్థుల సమాచారం కూడా ఇస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. చాలా ఏళ్లుగా నిరుద్యోగులు గ్రూప్1 కోసం ఎదురుచూస్తున్నారని, ఆలస్యం లేకుండా విచారణ ముగించాల్సి ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ విషయంపై తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఈ నెల 28న తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ.20 వేలు జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.



# సమస్యలపై ఎంపీ ఈటలకు వినతి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

హయత్ నగర్ డివిజన్ లోని కమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తో కలసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని వారి నివాసం లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ తో కలసి ఎంపీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కమలానగర్ కాలనీ అధ్యక్షులు టీవీ రావు , ప్రధాన కార్యదర్శి సుబ్బారావు , సంక్షేమ సంఘం సభ్యులు మల్లికార్జున్ , వెంకటేశ్వర్లు , సంగ్రామ్ , జగదీష్ , సత్యనారాయణ , సత్యమూర్తి తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగలు

- మండుతున్న ఎండలు
- ఉదయం నుంచే భానుడిప్రతాపం
- ఉష్ణోగ్రతలు బెంబేలెత్తుతున్న జనం
- మరింత పెరుగుతా యంటున్న వాతావరణ శాఖ
- శీతల పానీయాలతో యువతకు ఉపాధి

ఆమనగల్లు, విశాల భారతి:

**భానుడు నిప్పులు కక్కుతున్నాడు. ఓ వైపు భగభగలు.. మరో వైపు వడగాల్పులతో జనం బెంబేలెత్తిపో తున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే వేడి తీవ్రత కనిపిస్తోంది. బయటికెళ్తే నెత్తిపైన కుంపటి పెట్టినట్లే మండిపోతున్నది. ఇక రాత్రుళ్లు ఉక్కబోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రెండు మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.ఇల్లు దాటి బయటకు రావాలంటే జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల సమయంలో ప్రయాణాలు రద్దు చేసుకుంటే మంచిదని సూచిస్తున్నారు**



### ఫీచర్స్ ఆధారంగా ధరలు..

ఎండలు అధికంగా ఉంటున్న క్రమంలో కూలర్లను కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఆసక్తి చూపిస్తున్నారు. సులభ వాయిదాలతో సామాన్యులకు సైతం ధరలు అందుబాటులో ఉన్నాయి. సైజు, క్వాలిటీని బట్టి మార్కెట్లో అందుబాటులో లభిస్తున్నాయి.
కోట రాజేష్ కుమార్, విక్రయదారుడు

పట్టపగలే చుక్కలు చూడటం అంటే ఇదేనేమో. మండుతున్న ఎండలకు జనం చుక్కలు చూస్తున్నారు. బయటికి రావలంటేనే జనం జంకుతున్నారు. ఉదయం సూర్యోదయం నుంచే సూర్యుడు విశ్వరూపం ప్రదర్శిస్తుండటంతో వేడిమికి తాళలేక ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ఎప్రిల్ నెలలోనే ఇలా ఉంటే.. ముందు ముందు ఎండలు ఎలా ఉండయోబోతున్నాయని భయపడుతున్నారు. ముదిరిన ఎండల మూలంగా శీతల పానీయాల కేంద్రాల కొనుగోలు దారులతో కళకళ లాడుతున్నాయి. కూలర్లు, ఏసీ మరమ్మతులు బిజీబిజీగా మారాయి.

**జాగ్రత సుమీ..**

ఎండలు ముదురుతుండడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతు న్నారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా బయట తిరిగే ఉద్యోగులు, మార్కెటింగ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్లు అప్రమత్తంగా లేకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఎండ నుంచి రక్షణతో పాటు రోగ నిరోధక శక్తి తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎండలో ఎక్కువగా తిరగడం.. పనిచేయడంద్వారా శరీరంలో ఉన్న లవణాల శాతం తగ్గిపోతుందని, నీరసంగా, బలహీనంగా మారుతారని అంటున్నారు.

**ఉపాధి పొందుతున్న యువత...**

వేసవి కాలం ప్రారంభంలో ఎండలు తీవ్రత పెర గడం వలన సీజనల్ వ్యాపారాలు ఊపందు కున్నాయి. ప్రతియేటా నిరుద్యుగులు ఉపాధి కోసం చిరు వ్యాపారులైన కొబ్బరి బొండాలు, జ్యుస్, లస్సీ, చెరుకు విక్రయాలు, శీతల పానీ యాల విక్రయాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. తోపుడు. బండ్లు, ఫుట్పాత్లపై, చిన్న చిన్న కోట్లను ఏర్పాటు చేసు కుని విక్రయాలు సాగిస్తున్నారు.

**పెరిగిన ఉష్ణోగ్రతలు..**

రెండు రోజుల నుంచి ఉష్ణోగ్ర రోజుకు పెరిగిపోతున్నాయి. జనులు ఇండ్లు దాటి బయటకు రావడంలేదు. రాష్ట్రంలో ఉత్తర దిశ నుంచి అతి తక్కువ ఎత్తులో వేడి గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంటుంది. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల సమయంలో బయటి ప్రయాణాలేవీ చెయొద్దని సూచిస్తున్నారు.

**ఆకట్టుకునేలా డిజైన్లు**

చాలా మంది దుకాణదారులు వినియోగదారులను ఆకట్టుకునేందుకు దుకాణం ఎదుట రకరకాల కూలర్లను అందుబాటులో ఉంచుతున్నారు. గతంలో గడ్డితో తయారు చేసిన కూలర్స్ ఉండగా.. తాజాగా కూలింగ్ ప్యాడ్స్ కలిగిన కూలర్లు, బ్లోయర్ తో కూడిన కూలర్ తదితర రకాలు లభిస్తున్నాయి. ఇవి సామాన్యులకు సైతం అందుబాటులో ఉంటున్న క్రమంలో అధికంగా కూలర్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.. వేసవి కాలంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ గాలి వేడిగా ఉంటున్న క్రమంలో అధికంగా కూలర్లను కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఎండలు మరింతగా ఉండే అవకాశం ఉండడంతో పాటు వడగాల్పులు వీస్తుంటాయి. ఈ క్రమంలో వాటి నుంచి రక్షణ పొందేందుకు కూలర్లను కొనడానికి మొగ్గు చూపుతున్నారు. కూలర్ల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయనే చెప్పుకోవచ్చు. ప్రారంభ ధర రూ.3 వేల నుంచి రూ.26 వేల వరకు ఉన్నాయి. ఇందులో లీటర్లు, కంపెనీల బట్టి ధరలుండగా.. అందుబాటులో సామాన్యులు రూ.3వేల నుంచి రూ.10వేల వరకు కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. వీటిలో లీటర్ల కెపాసిటీ అధికంగా ఉంటే మరింత చల్లదనంగా ఉంటాయనే భావనలో వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు.

### సామాన్యుని దృష్టి కూలర్ల వైపే..

సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో కొత్త డిజైన్లతో మార్కెట్లో లభిస్తున్న వైనం రోజు రోజుకు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ వేడి అధికంగా ఉంటుండగా.. ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు ఆసక్తి చూపటం లేదు. ఇళ్లల్లోని ఫ్యాన్ గాలి సైతం వేడిగా వస్తున్న క్రమంలో అందరి దృష్టి కూలర్ల వైపు పడింది. ఎండ వేడిమి నుంచి రక్షణ పొందేందుకు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్న పరిస్థితులుండగా.. ఇంట్లో నైనా కూల్ కూల్ గా ఉండాలని భావిస్తున్నారు. ఏసీల కొనుగోలుపై అయిష్టత ఉన్న వారు కూలర్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో సమ్మర్ లో ఇంట్లో ఉన్నంత సేపయినా చల్లగా ఉండేందుకు ఇష్టపడుతున్నారు.





విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
01.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## ముగిసిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సమ్మె

- హాజరైన ఓయూ రిజిస్ట్రార్..

**విశాల భారతి, ఓయూ:**

రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలోని కాంట్రాక్టు అధ్యాపకులు గత 24 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తూ గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తూ విషయం తెల్సిందే.మంగళవారం ప్రభుత్వంలోని పెద్దలు అధికారులతో జరిగిన సంప్రదింపులు, సీఎం ని కలిసిన తర్వాత సీఎం కి హామీ మరియు అధికారుల సూచన మేరకు,

రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొ. నరేష్ రెడ్డి దీక్ష శిబిరానికి వచ్చి రాష్ట్ర ప్రభుత్వం మీ డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తోంది త్వరలోనే మీ సమస్య పరిష్కరించబడుతుందని చెప్పారు. నిరవేధిక సమ్మెని ఆపివేయండి ప్రభుత్వ ప్రతినిధిగా నేను హామీ ఇస్తున్నానని తెలియజేశారు. ఉద్యమాన్ని మరియు నిరవధిక సమ్మెను తాత్కాలికంగా ఆపివేస్తున్నట్టు, కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటి కమిటీ తెలియజేసింది.తమ నిరవధిక సమ్మె కాలంలో తమ కష్టాలను తమ డిమాండ్లను అర్థం చేసుకొని సహకరించిన రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలకు, అధికారులకు, యూనివర్సిటీలలోని అధికారులకు, పెద్దలకు, మీడియా వారికి, పత్రిక ప్రతినిధులకు, ధన్యవాదాలు చెప్పారు.

## పది ఫలితాల్లో విద్యార్థినులు ప్రథమ స్థానం

**కీసర,విశాలభారతి;**

రాష్ట్ర వ్యాప్తంగా విద్య శాఖ పదోవ తరగతి ఫలితాలు విడుదల చేసింది.కీసర జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదోవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో విద్యార్థినులు ప్రథమ స్థానంలో నిలిచిన జీ లక్ష్మీ ప్రసన్న 537, కే నక్షత్ర 513,ఏం మనీషా 515, కే హర్షిత 523 వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



# సింగరేణి ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

- ఎమ్మెల్యే పాయంకు వినతి పత్రం అందజేత

**మణుగూరు, విశాలభారతి:**



రాజపేట విట్టల్ రావు నగర్ పీకే వన్, బాపన గుంట గ్రామాలు సింగరేణి ఎఫెక్ట్ ఏరియాతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు, రైతులు, మంగళ వారం నాడు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి అందించి వారి ఆవేదనను వెల్లబుచ్చారు. మణుగూరు ఓసి ఎఫెక్ట్ ఏరియాతో ఇప్పటికే ప్రతిరోజు సింగరేణి బ్లాస్టింగ్ తో ఇల్లులు దెబ్బతిన్నాయని, గోడలు బీటల వారి ,క్రాకులు వచ్చాయని, దుమ్ము ధూళి ఇండ్ల మీద పడడం, చెట్ల మీద పడడంతో మంచినీరు కూడా కాలుష్యం అయిపోయిందని, ప్రతిరోజు గ్రామాలలో ఏదో ఒక సమస్యతో వ్యక్తి ప్రజల రోగాల బారిన పడి ఆసుపత్రిలో పాలవుతున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏరియాలలో సింగరేణి కోసం భూములు ఇచ్చే రైతుల ఇల్లు కూడా ఉన్నాయని ,కేవలం 50 మీటర్ల దూరం నుండే మా గ్రామ పక్క నుంచి సింగరేణి ఎఫెక్ట్ జరుగుతుందని, ఇంత దగ్గరగా బ్లాస్టింగ్ జరిగితే ఈ గ్రామాలలో మేము ఎలా జీవించాలని వారు అన్నారు.1 కిలోమీటర్ దూరం నుంచే బ్లాస్టింగ్ జరిగితే ఇండ్లు ఊగిపోతున్నాయని, అలాంటిది 50 మీటర్ల దూరంలో బ్లాస్టింగ్ జరిగితే మేము ఎలా ఉండాలని తమరు సంబంధిత కలెక్టర్,అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి , మాకు కూడా పరిహారం ఇప్పిచ్చి ,మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి, మమ్మల్ని ఆదుకోవాలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్, ఏఐటియుసి మణుగూరు మండల కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, రాజుపేట ,విట్టల్ రావు నగర్ , గ్రామస్తులు ఐయితన బోయిన వెంకన్న, బొజ్జ సదానందం,శ్రీకాకుళం వీరమల్లు,రాజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలోనే తొర్రూరును అభివృద్ధి

- మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి రూ 3.50 కోట్లు మంజూరు
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలోనే తొర్రూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం టీఎఫ్ఐడిసి నుండి రూ.3.50 కోట్ల నిధులను మంజూరి చేయించి బుధవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమానాల జాన్స్ రెడ్డి తో కలిసి చెరువు కట్టపై కొబ్బరి కాయ కొట్టి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తొర్రూరు పట్టణ ప్రజలు ఆశించిన పెద్ద చెరువు కట్ట అభివృద్ధి కల సాకారమైందని, ప్రజల ఈ దీర్ఘకాల కోరికను నెరవేర్చడానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మినీ ట్యాంక్ బండ్ ను హైదరాబాద్ ట్యాంక్ బండ్ కు దీటుగా తయారు చేస్తామన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు కిషోర్ రెడ్డి, డాక్టర్ పోనుగొట్టి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి,చాపల బాపురెడ్డి,పెదగాని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి హక్కులను రక్షించుకోవాలి

- ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏటూరు నాగారం డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్య

**వాజేడు, విశాలభారతి:**

మండల అధ్యక్షులు లోడిగ నరసింహారావు అధ్యక్షనలో పేరూరు గ్రామంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏటూరు నాగారం డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల పై కుటిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసి జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్చిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను ఈ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల మనగడను ప్రమాదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసుల రక్షణకై మాట్లాడవలసిన ఆదివాసి రాజకీయ నాయకులు వారి వారి పార్టీల అజెండానే మోస్తున్నారు తప్ప ఆదివాసి జాతి మనుగడ గురించి మాట్లాడే రాజకీయ నాయకులు కరువయ్యారు అని మండిపడ్డారు.ఇలాంటి పరిస్థితుల్లో మన హక్కులు మన చట్టాలను మన రిజర్వేషన్ను మనమే కాపాడుకోవాలని ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వాజేడు మండల అధ్యక్షులు లోడిగ నరసింహారావు,కార్యదర్శి కుర్సం సుధాకర్, బొగ్గుల ప్రశాంత్, లోడిగ చిన నరసింహారావు, రాజేష్, రఘు ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా దాసగాని సుమ ఎన్నిక

**దేవరుప్పల, విశాలభారతి:**



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదో మహాసభలు ఆదివారం ముగిసాయి.ఖమ్మంలో జిల్లా కేంద్రంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో ఈనెల 25 నుంచి 27 వరకు అంగరంగ వైభవంగా ఈ మహాసభలను నిర్వహించారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షుడు విపి సాను,జాతీయ ఉపాధ్యక్షుడు నితీష్ నారాయణ హాజరయ్యారు.61 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికయిందని రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు తెలిపారు.నూతన రాష్ట్ర కమిటీ సభ్యయురాలిగా జనగామ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ ఎన్నికయ్యారని తెలిపారు.అనంతరం సుమ మాట్లాడుతూ తనపై నమ్మకం తో రాష్ట్ర కమిటీలో స్థానం ఇచ్చినందుకు కేంద్ర కమిటీకి,రాష్ట్ర న్నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాటం చేస్తానని,స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే ఆశయాలతో ముందుకు సాగుతానని,అదేవిధంగా నిరంతరం విద్యార్థుల సమస్యల పైన సుదీర్ఘ పోరాటాలు చేస్తానని,విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని,అదేవిధంగా అధ్యయనం పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతామని,రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## పదవ తరగతి ఉత్తీర్ణులకు బహుమతులు

**చౌటుప్పల్, విశాలభారతి:**

మండలంలోని పదవ తరగతి పరీక్షలలో ఏ1576/575 మార్కులతో మొదటి స్థానం ఉత్తీర్ణత సాధించిన ఆర్ల మనోజ్ మరియు కొలను శివాని లకు ట్రినిటీ పాఠశాల యజమాన్యం తరుపున ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీద వారికి అందజేయడం జరిగినది. తదనంతరం వారు మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. మిగతా విద్యార్థులు అసహనానికి గురికావద్దని చదువు జీవితంలో లో ఒక భాగం మాత్రమే అని అదే జీవితం కాదని తొందరపడి ఏటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ పాఠశాల చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల, మరియు ఉపాధ్యాయులు వారికి శాలువా కప్పి అభినందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**నూతనకల్, విశాలభారతి:**

నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు ఎర్రోజు అరవింద్‌సింధుజ నూతన వధూవరులను ఆశీర్వదించిన నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెడ తిర్మల్ రెడ్డి . నూతన జీవితానికి నాంది పలుకుతూ ఏడు అడుగులేసి మూడుముళ్ల బంధంతో ఒకటైన నూతన జీతాన్ని ప్రారంభిస్తున్న ఇరువురికి శుభాకాంక్షలు తెలిపి వారి యొక్క జీవితం నిండు నూరేళ్లు హాయిగా కొనసాగాలని కోరుకున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు బోనగిరి అనిల్, గణేశ్ , సందీప్ పాల్గొన్నారు.



## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

- రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, విశాలభారతి:**

రైతులకు మెరుగైన సేవలు అందించాలని రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే పాయం అన్నారు. బుధవారం నాడు మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వ్యవసాయ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని రైతులకు అందించే సేవలు పై మాట్లాడారు, వర్షాకాలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ముందంజు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందించిన కార్యక్రమాలు రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, సన్న బియ్యానికి 500 వందలు బోనస్, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇలా అనేక విషయాలపై చర్చించారు, అదేవిధంగా నియోజకవర్గంలో అన్ని మండలాలలో ఇన్ టైంలో ఎరువులు విత్తనాలు సీడ్ రైతులకు ఏది అవసరం అనేదానిపై ప్రత్యేక దృష్టికి పెట్టాలని రైతులకు వ్యవసాయ శాఖ అధికారులకు అభినవ సంబంధాలు ఉంటాయని వాటిని ఎప్పటికీ అదేవిధంగా కొనసాగించాలని రైతులకు కష్టం కలగకుండా మెరుగైన సేవలు అందించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ డి ఏ తాతారావు, పి ఏ సి ఎస్ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గస్థాయి అగ్రికల్చర్ ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం జయించిన పదిలో వికసించిన విద్యార్థులు

**తొర్రూరు, విశాలభారతి:**



పేదరికం జయించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పైండ్ల తేజశ్రీ 541 మార్కుల తో ఉత్తీర్ణత సాధించారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలలో దీటుగా మార్కులు సాధించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. హనుమకొండ సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కాంబోజు ఉమేష్ 522 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమమైన మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.




## శూద్ర సేన మహిళా కమిటీ ఎన్నిక

**తిరుమలగిరి, విశాలభారతి:**

మండల శూద్ర సేన మహిళా కమిటీని బుధవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు సంపతి లలిత ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఎండి జానీ బేగం, ఉపాధ్యక్షురాలుగా వీరమ్మ , కార్యదర్శిగా లక్ష్మి, సహాయ కార్యదర్శిగా నవ్య, కోశాధికారిగా మంగమ్మ ల తో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సూద్ర సేన మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్ లలిత మాట్లాడుతూ కొంతమంది స్వార్థపరులు మహిళలను ఇబ్బందులకు గురి చేస్తూ ఆర్థికంగా నష్టం పెట్టి బాధ పెట్టాలని చూస్తున్నారని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారికి తగిన గుణపాఠం తప్పదని అన్నారు. తమ సంఘం చట్ట పరిధిలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై వేధింపులపై పోరాడుతుందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డవారిని తమ సంఘం తగిన గుణపాఠం చెప్తుందని వారు హెచ్చరించారు.

cinema updates



# బాలయ్య శివ తాండవం

నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో వచ్చిన 'అఖండ' సినిమా బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు అంతకుమించి ఈ సినిమా సీక్వెల్ 'అఖండ 2: తాండవం' సిద్ధమవుతోంది. ఈ భారీ యాక్షన్ సినిమాను సెప్టెంబర్ 25 దసరా సందర్భంగా రిలీజ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌లో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే 'అఖండ 2' షూటింగ్ ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళా, గోదావరి ప్రాంతంలో జరిగిన షెడ్యూల్స్‌తో మొదలైంది. సినిమాలో బాలయ్యతో పాటు ఆది పినిశెట్టి విలన్‌గా, సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. థమన్ ఎస్ సంగీతం, సి. రామ్‌ప్రసాద్ సినిమాటోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటింగ్‌తో సినిమా టెక్నికల్‌గా బలంగా ఉంటుందని టాక్. బాలయ్య అఘోరా రోల్ మళ్లీ హైలైట్ కానుంది. అభిమానులు సినిమా టీజర్, ట్రైలర్ కోసం కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా బాలయ్య, బోయపాటి హ్యాట్రిక్ కాంబోకు మరో బ్లాక్‌బస్టర్‌గా నిలవనుంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే, 'అఖండ 2' క్లైమాక్స్ ఎపిసోడ్ మే 12, 2025 నుంచి గ్రీస్‌లో షూట్ చేయనున్నారు. ఈ నెల రోజుల షెడ్యూల్‌లో బాలయ్య శివ తాండవంలా కనిపించనున్నాడని తెలుస్తోంది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్స్‌లో ఈ హై-ఓక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు గ్రాండ్ విజువల్ అప్పీల్ తెస్తాయని టీమ్ భావిస్తోంది. ఈ క్లైమాక్స్ సినిమాలోనే హైలైట్ అవుతుందని, బాలయ్య ఎనర్జీ థియేటర్లలో జోష్ నింపుతుందని అంటున్నారు. గతంలో 'అఖండ' సినిమా క్లైమాక్స్‌ను తమిళనాడులోని ఓ టెంపుల్‌లో షూట్ చేశారు, అది ఫ్యాన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పించింది. ఈసారి గ్రీస్‌లో జరిగే షూట్ మరింత గ్రాండ్‌గా ఉంటుందని టాక్. బోయపాటి శ్రీను మాస్ ఎలిమెంట్స్‌తో బాలయ్యను సరికొత్త లెవెల్‌లో చూపించేందుకు ప్లాన్ చేస్తున్నాడు. గతంలో 'సింహా', 'లెజెండ్' సినిమాలతో ఈ కాంబినేషన్ అభిమానులను అలరించింది. 'అఖండ 2' కూడా అదే రేంజ్‌లో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొడుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఇక మే మొదటి వారంలో హీరో లేని టాకీ సీన్స్ షూట్ చేసి, మే 10 నుంచి బాలయ్యతో కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్ జూన్ 9 వరకు కొనసాగుతుంది. బాలయ్య బర్త్‌డే సమయానికి టీజర్ రిలీజ్ చేసే ఛాన్స్ ఉందని సమాచారం. ఈ టీజర్‌తో సినిమా హైప్ మరింత పెరుగుతుందని టీమ్ భావిస్తోంది.



# రిస్క్ కు వెనుకాడను

ఏ మాయ చేసావే సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టి తర్వాత సౌత్ లోని హీరోలందరితో వరుసపెట్టి సినిమాలు చేసి స్టార్ హీరోయిన్ గా మారిన సమంత, రీసెంట్ గా బాలీవుడ్ లోకి కూడా ఎంటరైన విషయం తెలిసిందే. నటిగా ఓ వైపు సినిమాలు చేస్తూనే మరోవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే బ్యానర్ ను స్థాపించి నిర్మాణరంగంలోకి అడుగుపెట్టి నిర్మాతగా కూడా మారింది సమంత. మంత నిర్మించిన మొదటి సినిమా శుభం ఈ నెల 9వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే శుభం నుంచి రిలీజైన టీజర్, ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సమంత నిర్మించిన సినిమా కావడం, దానికి తోడు శుభంలో సమంత కూడా ఓ గెస్ట్ రోల్ చేయడంతో ఈ సినిమాపై అందరికీ ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉంటే శుభం ప్రమోషన్స్ లో భాగంగా మీడియాతో మాట్లాడిన సమంత, నిర్మాతగా తాను తీసుకున్న రిస్క్ గురించి మాట్లాడింది. సినీ ఇండస్ట్రీలో 15 ఏళ్లుగా ఉంటూ సినిమాపై మంచి అభిరుచి, ప్రేమ పెరగడం వల్ల భయం పోయిందని, నిర్మాతగా ఉండటం రిస్క్ అయినప్పటికీ రిస్క్ తీసుకోకపోతే మార్పు రాదని, తానెప్పుడూ రిస్క్ తీసుకోవడానికి రెడీ గానే ఉంటానని సమంత తెలిపింది. తన కెరీర్లో ఎన్నో రిస్కులు చేశానని, వాటిలో చాలా వరకు ఫలించాయని చెప్పిన సమంత, 15 ఏళ్లుగా సినిమాల గురించి, ఆడియన్స్ కు ఎలాంటి కథలు చెప్పాలనే విషయంపై కొంత పట్టు సాధించానని తనకు నమ్మకమొచ్చాకే సినీ నిర్మాణంలోకి దిగానని, తన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ వెనుక మంచి టీమ్ ఉందని, ఈ సినిమా కోసం టీమ్ మొత్తం తమ ఫుల్ ఎఫర్ట్స్ పెట్టామని, తమ పనికి మంచి ఫలితం వస్తుందని ఆశిస్తున్నట్టు సమంత చెప్పుకొచ్చింది. అయితే నటిగా ఉండటానికీ, నిర్మాతగా వ్యవహరించడానికీ చాలా తేడా ఉందని చెప్తున్న సమంత, నటిగా ఉంటే కేవలం తన పని వరకు తాను నిర్వర్తిస్తే చాలని, కానీ నిర్మాతగా ఉంటే సినిమాలోని ప్రతీ క్రాఫ్ట్ గురించి తెలుసుకునే అవకాశం ఉంటుదని, శుభం సినిమాతో తాను చాలా నేర్చుకున్నానని, ఇప్పడే ప్రొడక్షన్ లోకి ఎంటర్ అయినందున ముందు ముందు ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉందని తాను తెలిపింది. నిర్మాతగా తాను ఫలానా జానర్ సినిమాలే తీయాలని కట్టుబడి కూర్చోలేదని, అన్ని రకాల జానర్లలో సినిమాలు చేసి, అందరినీ మెప్పించాలని చూస్తున్నట్టు సమంత తెలిపింది. కానీ ఒక మహిళగా తనకు ఎలాంటి కథకు నచ్చుతాయో, ఎలాంటి కథలను తాను ఆడియన్స్ కు చెప్పాలనుకుంటున్నానో అవే తన నిర్మాణంలో సినిమాలను నిర్ణయిస్తాయని సమంత చెప్పింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.